శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 18 ఏప్రిల్ 2023

తెలంగాణ ప్రజలకి వైసీపీ బేషరతుగా క్షమాపణ చెప్పాలి

రెండు మూడు రోజులుగా తెలంగాణ మంత్రి ఒకరు ఆంధ్రప్రదేశ్ పై వ్యాఖ్యలు చేయడం దానికి ప్రతిస్పందనగా వైసీపీ నాయకులు విమర్శలు చేయడం... ఈ క్రమంలో హద్దులు దాటి మాట్లాడటం చాలా ఇబ్బందికరంగా మారిందని జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ ఒక ప్రకటనలో విశ్లేషించారు. గతంలో కూడా నాయకులకు నేను ఒకటే చెప్పాను. పాలకులు వేరు ప్రజలు వేరు. పాలకులు చేసిన వ్యాఖ్యలతో ప్రజలకు సంబంధం లేదు. మంత్రి హరీష్ రావు గారు ఏ సందర్భంగా వ్యాఖ్యాలు చేశారో తెలియదు. దానికి ప్రతి స్పందనగా వైసీపీ నాయకులు, మంత్రులు తెలంగాణ ప్రజలను తిట్టడం, తెలంగాణ ప్రాంతాన్ని విమర్శించడం, తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బ తీసేలా మాట్లాడటం నాకు వ్యక్తిగతంగా మనస్తాపం కలిగించింది. దయ చేసి వైసీపీ నాయకులకు నా విన్నపం... నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడండి. సదరు తెలంగాణ మంత్రి చేసిన వ్యాఖ్యలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని కించపరిచేలా ఉన్నాయి అనుకుంటే ఆయన్నే విమర్శించండి. అంతేకానీ తెలంగాణ ప్రజలను వివాదాల్లోకి లాగవద్దు. ముఖ్యంగా వైసీపీ సీనియర్ నాయకులు దీనిపై స్పందించాలి. మీకు తెలంగాణలో ఇళ్లు, వ్యాపారాలు ఉన్నాయి. బొత్స గారు లాంటి వాళ్లు ఇక్కడ వ్యాపారాలు చేసిన వాళ్లే కదా? బొత్స గారి కుటుంబానికి ఇక్కడ కేబుల్ వ్యాపారం ఉండేది. దయచేసి మంత్రి వర్గంలో ఎవరైనా అదుపు తప్పి మాట్లాడితే తోటి మంత్రులతోపాటు ముఖ్యమంత్రి ఆ వ్యాఖ్యలను ఖండించాలి. తెలంగాణ ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పాల్సిన అవసరం ఉంది అని జనసేనాని స్పష్టం చేశారు.

ఇసుక, మట్టి అక్రమ తవ్వకాలు అడ్డుకొంటే కేసులు పెడతారా?

* వైసీపీ ఇసుక దోపిడీని కచ్చితంగా నిలువరిస్తాం

వైసీపీ ముఖ్య నాయకుల నుంచి నియోజకవర్గ స్థాయి నాయకుల వరకూ ఇసుక దోపిడీ ప్రధాన ఆదాయ మార్గమైపోయింది. అడ్డగోలుగా ఇసుక, మట్టి తవ్వేస్తున్నా అధికార యంత్రాంగం చేష్టలుడిగి చూస్తోంది. అక్రమ తవ్వకాలపై న్యాయ పోరాటం ద్వారానో, ప్రజా పోరాటం ద్వారానో అడ్డుకొంటున్న జనసేన నాయకులను తప్పుడు కేసులతో వేధిస్తున్నారని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ ఒక ప్రకటనలో విమర్శించారు. మండపేట నియోజకవర్గం కపిలేశ్వరపురం మండలంలోని తాతపూడి దగ్గర గోదావరి తీరంలో అక్రమంగా ఇసుక, మట్టి తవ్వుతుండటంతో ఆ నియోజకవర్గం జనసేన పార్టీ ఇంఛార్జ్ శ్రీ వేగుళ్ళ లీలాకృష్ణ హైకోర్టులో పోరాడుతున్నారు. అక్కడి లంక భూముల్లో యధేచ్ఛగా ఇసుక, మట్టి తవ్వేస్తున్న విషయాన్ని న్యాయస్థానం దృష్టికి తీసుకువెళ్లారు. ఈ క్రమంలో శ్రీ లీలాకృష్ణతోపాటు మరో ముగ్గురు జనసేన కార్యకర్తలపై కేసులు నమోదు చేయడాన్ని ఏ విధంగా అర్థం చేసుకోవాలి? దోపిడీని అడ్డుకొంటే కేసులు పెడతారా? అప్రజాస్వామికమైన ఈ అక్రమ కేసులపై కచ్చితంగా న్యాయపోరాటం చేస్తాం. ఓ వైపు రెవెన్యూ అధికారులు అక్కడ అక్రమ తవ్వకాలు సాగుతున్నాయని చెబుతూనే ఉన్నారు. గోదావరి ప్రవాహాన్ని అడ్డుకొనేలా రోడ్డు వేసి మరీ తవ్వుతున్నారు అంటే దోపిడీ కోసం వైసీపీ నాయకులు ఏ స్థాయిలో బరి తెగిస్తున్నారో అర్థమవుతోంది. రాష్ట్రంలో సాగుతున్న ఇసుక, మట్టి దోపిడీని జనసేన పార్టీ కచ్చితంగా నిలువరిస్తుందని శ్రీ నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు.



శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 18 ఏప్రిల్ 2023





రావిపాడులో ప్రారంభించిన జనం చెంతకు జనసేన

శతఘ్ని న్యూస్: పాలకొల్లు, జనసేన పార్టీ జిల్లా సెక్రటరీ బోణం చినబాబు ఆధ్వర్యంలో పోడూరు మండల అధ్యక్షులు పితాని వెంకటేష్ అధ్యక్షతన జనం చెంతకు జనసేన కార్యక్రమాన్ని పోడూరు మండలం రావిపాడు గ్రామంలో జనసేన నాయకులు, జనసైనికులు మరియు వీరమహిళలు కలిసి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా ఇంటింటికి తిరుగుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలను, జనసేన పార్టీ సిద్ధాంతాలను, జనసేన పార్టీని ప్రజల్లోకి తీసుకువెళ్లడం, జనసేన పార్టీ అధికారంలోకి వస్తే ప్రజలకు చేసే సంక్షేమం గురించి వివరిస్తూ ఈ కార్యక్రమం ముందుకు సాగుతుంది అని బోణం చినబాబు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో భాగంగా జనసేన సిద్ధాంతాలతో కూడిన కరపత్రాలను పంచిపెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ సెల్ నాయకులు అల్లు రాధాకృష్ణ, జిల్లా జాయింట్ సెక్రటరీ ఉన్నమట్ల ప్రేమ్ కుమార్, జిల్లా ప్రోగ్రామింగ్ కమిటీ సభ్యులు కొప్పిశెట్టి నాగరాజు, బొలిశెట్టి రమేష్, యలమంచిలి మండల అధ్యక్షులు కొడవటి వరబాబు, ఎంపిటిసి మానేపల్లి శ్రీధర్, ఎంపిటిసి యర్రంశెట్టి నర్సింహారావు, మరియు వీర మహిళలు జుత్తుక ప్రియాంక, మైగాపుల పద్మజ, కొప్పిశెట్టి జ్వాల, ముత్యాల అశ్వని, జనసేన నాయకులు లంకలపల్లి రవీంద్ర ప్రసాద్, కొర్రకుటి హరి, ఎడ్ల ప్రసాద్, చొప్పల చందు, అంబటి విజయ్, గుబ్బల భాస్కర్, గంటా కళ్యాణి నాయుడు, బిట్ట లక్ష్మీ నారాయణ, వెంపటల వంశీ, నల్లి ప్రసాద్, చెల్లబోయిన వెంకటరత్నం, గుండెమొగుల వీరాస్వామి, దుప్పనపుడి సతీష్, చేగొండి వేంకటేశ్వర్లు,మొయిల ప్రదీప్, ఇలపకుర్తి నరేష్, గాజుల వాసుదేవ రావు, లంకలపల్లి సుబ్రహ్మణ్యం, అంబటి రవి, లంకలపల్లి సాయిబాబు, విరగుముల గణేష్, హరి కృష్ణా, రామ్ పవనిజం, ప్రసాద్, మణికంత తదితరులు పాల్గొన్నారు.

పటాన్ చెరువు జనసేన ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

శతఘ్ని న్యూస్: పటాన్ చెరువు, తెలంగాణ రాష్ట్ర నాయకుల సూచనలు మేరకు పటాన్ చెరువు నియోజకవర్గంలోని ఐలాపురం గ్రామంలో జనసెన పార్టీ పటాన్ చెరువు కో-ఆర్డినేటర్ యడమ రాజేష్ ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మరియు జనసైనికులు పాల్గొన్నారు.



బస్సు షెల్టర్ నిర్మాణం కోసం పనులను ప్రారంభించిన జనసేన

శతఘ్ని న్యూస్: పోలవరం, జీలుగుమిల్లి మండలం, మడకంవారి గూడెం స్టేజి వద్ద రోడ్ సమస్యలు మరియు బస్సు షెల్టర్ సమస్యలపై ఇచ్చిన మాట ప్రకారం జిల్లా కార్యదర్శి గడ్డమనుగు రవి కుమార్, పోలవరం నియోజకవర్గం ఇంచార్జి చిర్రి బాలరాజు, మండల అధ్యక్షులు పసుపులేటి రాము సమక్షంలో పనులను ప్రారంభించడం జరిగింది. గ్రామస్థులు ఈ మార్గంలో ఎన్నో ఇక్కట్లు పడుతున్నామని, ఇదే మార్గం నుంచి సుమారు 15 గ్రామాల ప్రజలు నిత్యం ప్రయాణిస్తారని, మహిళలు పిల్లలు వృద్దులు కూర్చోవడానికి కనీసం బస్సు షెల్టర్ కూడా ఏర్పాటు చెయ్యలేని పరిస్థితి అని, అధికారులు, అధికారపార్టీ నాయకులు చెయ్యలేని పని జనసేన నాయకులు చేస్తున్నారని, అధికార పార్టీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు సిగ్గు పడాలని గ్రామస్థులు మండిపడ్డారు. గడ్డమనుగు రవికుమార్ కి చిర్రి బాలరాజుకి గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మల్లేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

మంగళవారం, 18 ఏప్రిల్ 2023

ముస్లిం యువతికి లక్ష రూపాయలు ఆర్థికసాయమందించిన జనసేన

శతఘ్ని న్యూస్: చంద్రగిరి నియోజకవర్గం, పాకాల మండలం, దామల చెరువు పంచాయతీలో ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి నజీర్ ఆధ్వర్యంలో జనసేన మైనారిటీ నాయకుల ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు డా.పసుపులేటి హరిప్రసాద్ రంజాన్ మాస పర్వదినాన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముస్లిం సోదర సోదరీమణులు నివసించే ప్రాంతాలను సందర్శించి అక్కడి నిత్యవసర సమస్యలను తెలుసుకుని, గ్రామ పెద్దలతో చర్చించి జనసేన ప్రభుత్వం రాగానే సమస్యల పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. కొన్ని నెలల కిందట చంద్రగిరి నియోజకవర్గం, పాకాల మండలం, దామలచెరువు మౌలాలిపేటలో నివసించే తల్లి తండ్రి ఎటువంటి ఆసరా లేని నిస్సహాయురాలయిన దిల్షాద్ అనే ముస్లిం మైనారిటీ ఆడబిడ్డకు ఇళ్లు కట్టుకొనుటకు ఒక లక్ష రూపాయలు సహాయం అందించడం జరిగింది. జిల్లా అధ్యక్షులు డా.పసుపులేటి హరిప్రసాద్ రూపాయలు 20000/- ఆర్థిక సహాయం అందిస్తా అని మాటిచ్చారు. ఆ మాట ప్రకారం 20వేల రూపాయలు దిల్షాద్ ముస్లిం ఆడబిడ్డకు ఆర్థిక సహాయాన్ని అందించి వారు ఇళ్లు నిర్మించుకునేందుకు సహాయం చేశారు. జనసేన నాయకులు రహంతుళ్ళ ఆధ్వర్యంలో ఆటో ర్యాలీ నిర్వహించారు. పేరసానిపల్లి పంచాయతీలో తురకపల్లిలో చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎం. నాసీర్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులతో ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. అదే తురకపల్లి గ్రామానికి చెందిన ముస్లిం సామజిక వర్గానికి చెందిన షబ్బీర్ అతి చిన్న వయసులో కిడ్నీ సంబంధిత వ్యాధితో మరణించడం జరిగింది. అయనకు ఇద్దరు ఆడ బిడ్డలు వారికి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో జిల్లా అధ్యక్షులు హరిప్రసాద్ చేతుల మీదుగా రూపాయలు 15,500/- భావజాన్ ఆధ్వర్యంలో 3 నెలల నిత్యావసర సరుకులు అందించడం జరిగింది. అనంతరం జనసేన కార్యకర్తలతో సమావేశమై పార్టీ విషయాలు చర్చించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తులసి ప్రసాద్, కార్యదర్శి ఆనంద్, జిల్లా కార్యదర్శి బాటసారి, పాకాల మండల అధ్యక్షులు తలారి గురునాథ్, ఐరాల మండల అధ్యక్షులు పురుషోత్తం, యర్రవారి పాళ్యం మండల అధ్యక్షులు మురళి, మండల ఉపాధ్యక్షులు దినేష్, మండల ప్రధాన కార్యదర్శి రహంతుల్ల, వాసు రాయల్, తులసి బాబు మైనారిటీ నాయకులు షాజహాన్, మస్తాన్, నౌమాన్, చాంద్ బాషా, భావజాన్ సీనియర్ నాయకులు నాగిరెడ్డి, బాలాజీ, హేమకిషోర్ తమ్మిశెట్టి మోహన్, చెంగల్ రాయులు, ఆసిఫ్ మరియు జనసేన పార్టీ నాయకులు వీర మహిళలు, విద్యార్థి విభాగం నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

"ఇంటింటా జనసేన"తో ప్రజలతో మమేకమవుతున్న కుంటిమద్ది జయరాం రెడ్డి

శతఘ్ని న్యూస్: అనంతపురం నియోజకవర్గం, అనంతపురం జిల్లా జనసేన ఉపాధ్యక్షులు లాయర్ కుంటిమద్ది జయరాం రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "ఇంటింటా జనసేన" కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ నగర్ నందు అనంతపురం నియోజకవర్గ ప్రజలతో మమేకమై జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఏ ఆశయ సాధన కోసమైతే జనసేన పార్టీని స్థాపించారో ఆ ఆశయాలను వివరిస్తూ స్థానిక ప్రజలతో మమేకమై స్థానిక సమస్యలు తెలుసుకొని జనసేన పార్టీ ఆవశ్యకతను, క్రియాశీలక సభ్యత్వ ఆవశ్యకతను తెలియజేయడం జరిగింది. జనసేన సిద్ధాంతాలతో కూదిన కరపత్రాలను పంచిపెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా జనసేన ఉపాధ్యక్షులు లాయర్ కుంటిమద్ది జయరాం రెడ్డి, దేవరాయల విజయ్, వినోదం లోకేష్, భవాని నగర్ మంజునాథ్, బాల కార్తీక్, సాయి, ప్రవీణ్ కుమార్, నారాయణ నాయక్, హేమంత్ నాయక్, కళ్యాణ్, కర్ణ, పురుషోత్తం నాయక్, రాజు, మహేష్ కుమార్, పోతురాజుల అశోక్, పబ్బిశెట్టి మంజునాథ్, ప్రవీణ్ కుమార్, వెంకటకృష్ణ, ప్రతాప్ మరియు జనసేన నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 18 ఏప్రిల్ 2023

రాజ్ న్యూస్ పాత్రికేయులు రామకృష్ణని పరామర్శించిన డాక్టర్ పిల్లా శ్రీధర్

శతఘ్ని న్యూస్: పిఠాపురం, పాత్రికేయులను రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని పిఠాపురం నియోజకవర్గ జనసేన నాయకులు డాక్టర్ పిల్లా శ్రీధర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పిఠాపురం పట్టణానికి చెందిన రాజ్ న్యూస్ టీవీ ఛానల్ పాత్రికేయులు రామకృష్ణ గత రెండు రోజుల క్రితం రోడ్డు ప్రమాదానికి గురై తీవ్ర గాయాల పాలవడం జరిగింది. విషయం తెలుసుకున్న పిఠాపురం నియోజకవర్గం జనసేన నాయకులు డాక్టర్ పిల్లా శ్రీధర్ రామకృష్ణ ఇంటికి వెళ్లి ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా డాక్టర్ పిల్లా శ్రీధర్ రామకృష్ణకు నిత్యావసర సరుకులను, ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ పిల్లా శ్రీధర్ మీడియాతో మాట్లాడుతూ జర్నలిస్టులకు ఏ అవసరం వచ్చినా తాను అన్ని విధాలుగా అండగా ఉంటానని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

భీమ్ నగర్లో దళితవాడలో జనచైతన్యం

శతఘ్ని న్యూస్: పిఠాపురం, ప్రభంజనంగా సాగుతున్న దళిత చైతన్యం కార్యక్రమంలో జనసేన సిద్ధాంతాలను ఉధృతంగా ప్రచారం చేస్తున్న వాకపల్లి సూర్యప్రకాష్. కులమత వర్గ వర్ణాలకు అతీతంగా ప్రపంచవ్యాప్తంగా అభిమానుల కలిగి ఉన్న పవన్ కళ్యాణ్ అభిమానుల్లో దళిత సోదరులు అగ్రగణ్యులు. నిస్వార్థమైన వారి ప్రేమాభిమానాలు ఓట్లకు మాత్రమే పరిమితం కాకుండా జనసేన గెలుపులో వారి నాయకత్వ భాగస్వామ్యాన్ని కూడా కోరుతూ నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల జనసేన పార్టీ అధికార ప్రతినిధి శ్రీమతి తోలేటి శిరీష ఆధ్వర్యంలో నిర్వహింపబడి ఎఫ్.కె పాలెం జనసేన నాయకులైన దాసం పట్టాభి, గోన శ్రీను, రామిరెడ్డి సూర్య చంద్రుడు(చిన్న) పెదిరెడ్ల చిట్టిబాయ్ ల సమక్షంలో కొనసాగి స్థానిక భీమ్ యువత సహకారంతో విజయవంతమైంది. కార్యక్రమానికి ముందుగా మహనీయులు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు అలంకరించి ఘనమైన నివాళులు తెలిపిన తదనంతరం స్థానిక క్రీడాకారులతో వాలీబాల్ కిట్ అందించిన వాకపల్లి సూర్య ప్రకాష్ పవన్ కళ్యాణ్ అభిమానులైన స్థానిక దళిత యువతతో సమావేశమయ్యారు. ఈ కార్యక్రమంలో పోలినాటి వీరబాబు, నూకతట్ల రామకృష్ణ, అంబేద్కర్ యూత్ ప్రెసిడెంట్ దొరబాబు, శీలం రమేష్, బల్ల రాజేష్, బల్ల లక్ష్మణ్, పలివెల నానీబాబు, దారా ఆదిరాజు, పోలినటి దుర్గారావు, నిర్మల్ కుమార్, ఎన్.సత్యాకిరణ్, దార ప్రవీణ్ కుమార్, ముక్కు వెంకటేష్, మచ్చా బద్రి, తదితర దళిత యువతతో ఏర్పాటైన ఈ సమావేశంలో కందరాడ ఎంపీటీసీ పిల్లా వెంకట దినేష్ గారు, మడగల రామకృష్ణ, బారుకుల కృష్ణ, మేక గణేష్, మేక నరేంద్ర, పేకెటి ఏసు, సందక గోవింద్, మండల నాయకులు తాటికాయల ప్రసాద్, మోటూరి మహేష్, రామిశెట్టి సూరిబాబు, తమ్మనబోయిన సుదర్శన్ మరియు గంజి గోవిందరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆప్ సబ్ కీ ఆవాజ్ సంస్థ ఆధ్వర్యంలో సెక్రెటరీలకు సత్కారం

శతఘ్ని న్యూస్: విశాఖ, ఆప్ సబ్ కీ ఆవాజ్ సంస్థ ఆధ్వర్యంలో వైజాగ్, యం.వి.పి.కాలనీలో శ్రీ గణేష్ జూనియర్ కాలేజి వేదికగా కార్పొరేటర్ గేదెల నాగరాజు, ప్రముఖ సైకాలజిస్ట్ డా.రామిశెట్టి జ్యోత్స్న, గణేష్ జూనియర్ కాలేజి ఛైర్మన్ బి.ఎల్.గణేష్ ప్రత్యేక అతిధులుగా యం.వి.పి.కాలనీ ప్రభుత్వ సచివాలయంలో విశిష్ట సేవలందించిన సెక్రెటరీలను సత్కరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గేదెల నాగరాజు మాట్లాడుతూ ఆప్ సబ్ కీ ఆవాజ్ సంస్థ సెక్రెటరీ బావిశెట్టి కిరణ్ కుమార్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఆప్ సబ్ కీ ఆవాజ్ సంస్థ స్ఫూర్తితో ఇతర సేవా సంస్థలు విశిష్ట సేవలందించిన వారిని ఈవిధంగా సత్కరిస్తే మరింత స్ఫూర్తిగా సేవలందిస్తారని తెలియజేశారు. ఈ సందర్భంగా గణేష్ జూనియర్ కాలేజి ఛైర్మన్ గణేష్ మాట్లాడుతూ ప్రత్యేక ప్రతిభ గల విద్యార్థులకు మేము ఉచితంగా కోచింగ్ మరియు హాస్టల్ సదుపాయం కల్పిస్తున్నామని తెలియచేసారు. ఈ కార్యక్రమానికి ఆప్ సబ్ కీ ఆవాజ్ సంస్థ సెక్రెటరీ బావిశెట్టి కిరణ్ కుమార్, జాయింట్ సెక్రెటరీ కొండేటి భాస్కర్, సంస్థ ప్రతినిధులు పోలిశెట్టి సూర్య ప్రకాష్, లక్ష్మీ ఎడ్యుకేషనల్ కన్సల్టెన్సీ అధినేత కె.నాని, ఉమా డయాగ్నొస్టిక్స్ అధినేత ఉమాశంకర్, పావని, యం.ఆర్.ఐ. టెక్నాలజిస్ట్ మేడిద కృష్ణ, హెల్పింగ్ హేండ్స్ కొమ్ముల భార్గవ్ వంశీ, ప్రముఖ ఫిజియోథెరపిస్ట్ రాజశేఖర్, విజ్ఞాన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ టెక్నాలజీ ఎన్.ఎస్.ఎస్ కో ఆర్డినేటర్ డా.సత్యలక్ష్మి గణేష్ జూనియర్ కాలేజి ఫ్యాకల్టీ కృష్ణ చైతన్య, రాంగోపాల్, రవికిరణ్ మరియు గోపాలకృష్ణ పాల్గొన్నారు.

డెంగ్యూ బాధితులను పరమర్శించిన దాసరి రాజు

శతఘ్ని న్యూస్: ఇచ్ఛాపురం, కవిటి మండలం, కపాసుకొద్ది గ్రామం మొత్తం సుమారు 90 శాతం మందికి డెంగ్యూ వ్యాధి పట్టిపీడిస్తుంది అని గ్రామ జనసైనికులు ఇచ్ఛాపురం నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ దాసరి రాజుకి తెలియజేయడంతో వాళ్ళని పరామర్శించి, వాళ్ళ యోగ క్షేమాలను తెలుసుకొని, వాళ్ళ పేద పరిస్థితులు తెలుసుకొని, రెక్కాడితే కానీ డొక్కాడని పరిస్థితి ఉంది అని తెలుసుకొని ఇప్పటికి ఈ గ్రామంలో డెంగ్యూ వ్యాధితో 9 ఏళ్ల పాప, 28 ఏళ్ల గృహిణి మరణించడం గ్రామస్తులు తెలియజేశారు. కానీ ఇప్పటివరకు ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం బాధాకరం. తక్షణమే కొద్ది రోజులు హెల్త్ డిపార్ట్మెంట్ దృష్టిసారించి మెడికల్ క్యాంపులు పెట్టాలని జనసేన పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో కపాసుకొద్ది గ్రామస్తులు, బడే రాజు, కుసుంపురం సర్పంచ్ అభ్యర్థి సురేష్ కుమార్, కల్యాగౌడో, జనసేన సోషల్ మీడియా బడగల రామకృష్ణ, అజయ్ మరియు తదితర జనసైనికులు పాల్గొన్నారు.

హిందూ స్మశానవాటికకు స్థలాన్ని కేటాయించండి జనసేన వినతి

శతఘ్ని న్యూస్: కదిరి, లక్షకు పైగా ఉన్నటువంటి కదిరి పట్టణ జనాభాలో హిందువులకు ఒక నిర్దిష్టమైన స్మశాన వాటికకు స్థలం కేటాయించండి అంటూ కదిరి జనసేన పార్టీ తరపున మూడు సార్లు కదిరి ఎమ్మార్వోకి వినతులు అందించడం జరిగింది. అయినా అధికారులు నిర్లక్ష్యంగా కాలయాపన చేస్తున్నారు. దీని కారణంగా హిందువులు ఎవరైనా చనిపోతే శవాలను రోడ్లకు ఇరువైపులా, కాలువల ప్రక్కన పూడ్చాల్సిన దారుణమైన పరిస్థితి వస్తోందని కదిరి పట్టణ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని కదిరి నియోజకవర్గ ఇంచార్జి భైరవ ప్రసాద్ తెలిపారు. ఇదే అంశాన్ని 2019 సంవత్సరం నుంచి జనసేన పార్టీ తరపున పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకొని వెళ్ళాము అయినా ప్రయోజనం లేకపోయింది. ఇదే అంశాన్ని మరొక్కసారి కదిరి రెవెన్యూ డివిజన్ ఆఫీసర్ (ఆర్.డి.ఓ)కి కదిరి జనసేన పార్టీ తరపున ఒక వినతిపత్రం అందించడం జరిగింది. ఆయన సానుకూలంగా స్పందించి తక్షణమే ఈ అంశం మీద ఆలోచన చేసి కదిరి పట్టణానికి 5 కిలోమీటర్ల పరిధిలో హిందువులకు ఒక స్మశాన వాటికకు స్థలం కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు కాయల చలపతి, లీగల్ సెల్ కూగటం రవీంద్ర, జిల్లా కార్యనిర్వహణ కమిటీ సభ్యులు లక్ష్మణ కుటాల, వానిల్లి అంజిబాబు, గంగాధర్, గంగరాజు, చంద్రశేఖర్, ఆదిశేషు, రఘునాథ్, గుంత ప్రతాప్, తదితర జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జనసేన గ్రామశాఖ అధ్యక్షులు చినబాబుకి సన్మానం

శతఘ్ని న్యూస్: రాజోలు మండలం, పొదలాడ గ్రామానికి చెందిన పంచదార చినబాబుకి ఉత్తమ సేవా అవార్డు లభించిన కారణంగా రాజోలు 4 షో థియేటర్ల అధినేత డాక్టర్ పాలిక శ్రీనివాసబాబు చినబాబుని సన్మానించారు. సామాన్య జీవనం సాగిస్తున్న చినబాబు తన కొద్దిపాటి ఆదాయంలో పేదలకు సహాయ సహకారాలు అందించడంలోను మరియు కరోనా సమయంలో విశిష్ట సేవలు అందించి ప్రజల హృదయాల్లో చినబాబు చిరస్థాయిగా నిలిచారని డాక్టర్ శ్రీనివాసబాబు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కొటికలపూడి సత్యనారాయణ, కొణతం నారాయణరావు, బత్తుల రవి, యనమనల రవి, రాజేష్, సురేష్, మామిడిశెట్టి తాతయ్య పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్

SRI TV

జనగళమే మా గళం

మంగళవారం, 18 ఏప్రిల్ 2023

ఘనంగా వేమగిరి జనసేన గ్రామకమిటీ ప్రమాణస్వీకారోత్సవం

శతఘ్ని న్యూస్: రాజమండ్రి రూరల్, వేమగిరి జనసేన పార్టీ నూతన గ్రామ కమిటీ ప్రమాణస్వీకారం కార్యక్రమంలో జనసేనపార్టీ ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షులు కందుల దుర్గేష్ జనసేన పార్టీ వేమగిరి గ్రామ కమిటీ కార్యవర్గం ప్రెసిడెంట్ కొప్పిశెట్టి రాజేష్, వైస్ ప్రెసిడెంట్ తోర్లపాటి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి సుంకర గోపాలకృష్ణ, కార్యదర్శులు మట్టపర్తి వరప్రసాద్, ఉంగరాల మణికంఠ, వాలాజీ శివకుమార్, ట్రెజరర్ కోలా కొండలరాజు, యూత్ ప్రెసిడెంట్ ఈలి సత్య, యూత్ వైస్ ప్రెసిడెంట్ నూతికుర్తి శ్రీను, మలిశెట్టి శ్రీరాములు, పార్టీ సలహాదారులు కొత్తూరు ముత్యాలరావు, కోలా శ్రీను, ఉంగరాల సత్తిబాబు, సంగిశెట్టి రాము, ఆలపాటి సూర్యనారాయణ, గ్రామ కమిటీ సభ్యులు అప్పారి రాంబాబు, బండి దినేష్, వీర లక్ష్మణరావు, కొత్తూరు శ్రీను, బోనం సురేష్, ఓడివి ప్రసాద్, గ్రామ అధికార ప్రతినిధి రావిపాటి మణికంఠ, సోషల్ మీడియా సభ్యులు రవి, వీరమహిళ సుంకర కళ్యాణి కావ్య. ఈ కార్యక్రమంలో కడియపులంక సర్పంచ్ మార్గాన్ని ఏడుకొండలు, కడియపులంక మాజీ సర్పంచ్ నరసయ్య, ఎంపీపీ గోవింద్, జేగురుపాడు ఎంపీటీసీ నాగిరెడ్డి రామకృష్ణ, కడియపు సవరం సర్పంచ్ చెక్కపల్లి మురళి, వైస్ ప్రెసిడెంట్ పాఠంశెట్టి రాంజీ, మల్లి శివ, జనసేన పార్టీ కడియం మండలం ప్రెసిడెంట్ ముద్రగడ జమ్మి రాజమండ్రి రూరల్ ప్రెసిడెంట్ చప్పా చిన్నారావు, ప్రధాన కార్యదర్శి బోడపాటి రాజేశ్వరి, అధికార ప్రతినిధి యామన నారాయణ గౌడ్, కార్యదర్శి అమీనా, కార్యదర్శి బీర ప్రకాష్, మట్టపర్తి నాగరాజు, పులుపు మూర్తి, అల్లంపల్లి ప్రసాద్, జంగా వినోద్, పరిమి మణికంఠ, అల్లంపల్లి నాయుడు, అవాంత్స శేఖర్, గెల సత్తిబాబు, రాకెట్ శ్రీను, కంద సతీష్, అల్లంపల్లి సాయి, తిర్నాతీ ఆనంద్, మట్టా ప్రసాద్, తుమ్మ సాయి చరణ్, చంద్రగిరి పోస్ట్ బాబు, అల్లంపల్లి మునికేష్ మరియు రాజమండ్రి రూరల్ మండలం, కడియం మండలం జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు, వీరమహిళలు పాల్గొనడం జరిగింది.

ముక్కొల్లు గ్రామ చెరువును దోచుకుంటున్న మట్టి దొంగలు: ఎస్ వి బాబు సమ్మెట

శతఘ్ని న్యూస్: పెడన, అగ్గిపుల్ల, సబ్బు బిళ్ళ, కుక్కపిల్ల కాదేది కవితకు అనర్హం అన్నారు శ్రీశ్రీ. వాగులు, వంకలు, గ్రామ చెరువులు, ప్రభుత్వ భూములు, పట్టా భూములు కాదేవి మట్టి దొంగతనానికి అనర్హం అంటున్నారు మట్టి దొంగలు. గూడూరు మండలం ముక్కోలు గ్రామంలోని గ్రామానికి సంబంధించిన చెరువును మట్టి దొంగలు అడ్డగా చేసుకుని రోజుకు వందలకొద్దీ టాక్టర్ ల మట్టిని అక్రమ రవాణా చేస్తున్నారు. సామాన్యుడు తమ ఇంటి అవసరం కోసం, పశువుల పాక బరంతు కోసమో 10 ట్రాక్టర్ల మట్టి తోలాలంటే సవాలక్ష అభ్యంతరాలు పెట్టే రెవెన్యూ సిబ్బంది వందల కొద్ది టాక్టర్ల నిత్యం అక్రమంగా తరలిస్తుంటే కళ్ళప్పగించి చూస్తున్నారు.

కాసుల కక్కుర్తి? మంత్రి ఆదేశం?

మంత్రి జోగి రమేష్ పెడన నియోజకవర్గంలో మండలానికో మట్టి ఏజెంట్ నియమించి నియోజకవర్గంలోని మట్టిని కొల్లగొడుతున్నాడు. ఇది నా మాట కాదు మట్టి మాఫియా సిండికేట్ మాట. “మేము డబ్బులు ఇచ్చాం ఈ మండలంలో మట్టి తోలుకునే హక్కు మాకే ఉందని బహిరంగంగా మట్టి మాఫియా చెబుతుంది.” రెవెన్యూ శాఖ నిర్లక్ష్యం, మంత్రి అండదండలతో ప్రతిరోజు వేలాది టిప్పర్ల మట్టి నియోజకవర్గంలో దాటిపోతుంది. జనసేన పార్టీ ఎన్ని పోరాటాలు చేసిన రెవెన్యూ అధికారుల నిర్లక్ష్య వైఖరితో మట్టి దోపిడిని అడ్డుకట్ట వెయ్యలేకపోతున్నాం. ప్రజలను చైతన్య పరుస్తాం, మట్టి విలువను తెలియజేస్తాం. మట్టి అక్రమ రవాణా వల్ల, మన ప్రాంతానికి, ప్రకృతికి జరిగే నష్టాన్ని వివరిస్తామని పెడన నియోజకవర్గ జనసేన నాయకులు ఎస్ వి బాబు సమ్మెట అన్నారు.



మృతుల కుటుంబాలను పరామర్శించిన చేబ్రోలు జనసైనికులు

శతఘ్ని న్యూస్: పిఠాపురం నియోజకవర్గం, జనసేన నాయకులు మరియు సాయిప్రియ సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు జ్యోతుల శ్రీనివాసు గొల్లప్రోలు మండలం చేబ్రోలుకు చెందిన జనసైనికుడు విప్పర్తి సందీప్ అనారోగ్యంతో మరణించారు. వీరి కుటుంబాన్ని నియోజకవర్గం జనసేన నాయకులు మరియు సాయిప్రియ సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు జ్యోతుల శ్రీనివాసు విప్పర్తి సందీప్ తలిదండ్రులైయిన విప్పర్తి నాగలక్ష్మి సింహచలంను పరామర్శించి విప్పర్తి సందీప్ మరణం పట్ల ప్రగాడసానుభూతిని తెలియజేసి, విప్పర్తి సందీప్ పవిత్రాత్మకి శాంతి చేకూరాలని మౌనం పాటించారు. కుటుంబం ఆర్థిక పరిస్థితి గూర్చి తెలుసుకొని సాయిప్రియ సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు జ్యోతుల శ్రీనివాసు చేబ్రోలు గ్రామ జనసైనికుల సమక్షంలో మృతుడు సందీప్ తల్లిదండ్రులకు తగు ఆర్థికసహాయం అందజేసారు. ఈ కార్యక్రమంలో అడ్డాల నాగబాబు, అల్లం దొరబాబు జనసేన గౌరవ అధ్యక్షులు, ముట్టాల సత్తిబాబు జనసేన మండల సంయుక్త కార్యదర్శి, జనసైనికులు దమ్ము చిన్న, జనసైనికులు పెద్దింటి శివ, గంటా గోపి, దొండపాటి లోవరాజు, బోండపాటి అప్పన్న, దొండపాటి ధర్మయ్య, కారకాటి శ్రీను, కారకాటి అప్పారావు, దొండపాటి అప్పారావు, కోతల నూకరాజు, జ్యోతుల వాసు, మేడిబోయిన శ్రీను, జ్యోతుల సీతారాంబాబు, జాన్, సాయిప్రియ సేవాసమితి, పిఠాపురం మండల కార్యదర్శి మేడిబోయిన హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మంగానెల్లూరులో మన ఇల్లు – మన జనసేన

శతఘ్ని న్యూస్: సూళ్లూరుపేట, జనసేన పార్టీ అధ్యక్షులు గౌరవనీయులు పవన్ కళ్యాణ్ ని ముఖ్యమంత్రిని చేసే దిశగా సూళ్లూరుపేట మండలం, మంగానెల్లూరు మేజర్ గ్రామ పంచాయతీలో సూళ్లూరుపేట నియోజకవర్గ జనసేన పార్టీ యువనేత రోసనూరు సోమశేఖర్ గడప గడపకు వెళ్లి స్థానిక ప్రజా సమస్యలు తెలుసుకుంటూ మరియు రాబోయే ఎన్నికల్లో గాజుగ్లాసు గుర్తుపై ఓటు వేసి జనసేన పార్టీని గెలిపించవలసిందిగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో తడ మండల ప్రధాన కార్యదర్శి పులి దిలీప్, చంటి, పోలయ్య, గిరి, పెంచలయ్య, శ్రీను, సంపత్, కిరణ్ మరియు స్థానిక జనసైనికులు పాల్గొని పవనన్న రావాలి పాలన మారాలి అంటూ నినాదాలు చేస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

SRI TV

మంగళవారం, 18 ఏప్రిల్ 2023



ఇస్లాం విద్య, ధార్మిక సంస్థలు, ప్రార్థన స్థలాలకు 25 లక్షల విరాళం ఆనందదాయకం: దూదేకుల కాసిం సైదా

శతఘ్ని న్యూస్: గురజాల, ఇస్లాం విద్య, ధార్మిక సంస్థలు, ప్రార్థన స్థలాలకు 25 లక్షలు రూపాయలు విరాళంగా అందించడం ఆనందదాయకమని జనసేన పార్టీ జిల్లా జాయింట్ సెక్రెటరీ దూదేకుల కాసిం సైదా హర్షం వ్యక్తం చేశారు. పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా విజయవాడ, మంగళగిరి, అమరావతికి చెందిన పలువురు ముస్లిం పెద్దలు ఉపవాస దీక్ష అనంతరం హైదరాబాదులో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ను కలిశారని, ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ ఇస్లాం విద్య, ధార్మిక సంస్థలు ప్రార్థన స్థలాలకు 25 లక్షల రూపాయలు విరాళంగా అందించి ముస్లిం నివాస ప్రాంతాల్లో మెరుగైన మౌళిక సదుపాయాల కల్పనకు జనసేన పార్టీ ప్రాధాన్యాత ఇస్తుందని చెప్పడం ముస్లిం సమాజంపై జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం అని, ముస్లిం సమాజం అభివృద్ధి చెందాలంటే పవన్ కళ్యాణ్ లాంటి నిజాయితీపరులు మన రాష్ట్రానికి అవసరమని రాబోయే రోజుల్లో ముస్లింలందరూ జనసేన పార్టీకి అండగా నిలబడి అధికారంలో రావడానికి కృషి చేస్తామని, అల్లా ఆశీస్సులు పవన్ కళ్యాణ్ పై ఉండాలని జనసేన పార్టీ జిల్లా జాయింట్ సెక్రెటరీ దూదేకుల కాశీం సైదా అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం కమిటీ సభ్యులు దూదేకుల సలీం, షేక్ మదీనా, షేక్ వలి, షేక్ అబ్దుల్ గఫూర్, దూదేకుల కాసిం, దూదేకుల సైదవలి తదితరులు పాల్గొన్నారు.

6 రోజులుగా కొనసాగుతున్న అవనిగడ్డ జనసైనికుల రిలే నిరాహారదీక్ష

శతఘ్ని న్యూస్: అవనిగడ్డ – కోడూరు ప్రధాన రహదారి నిర్మాణం చేపట్టాలని కోరుతూ అవనిగడ్డ నియోజక వర్గ జన సైనికులు చేపట్టిన రిలే నిరాహారదీక్షలో బాగంగా 6వ రోజు ఘంటసాల మండల జనసేన పార్టీ అధ్యక్షులు కోన రాజశేఖర్, మండల జనసైనికులు పాల్గొన్నారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి అవనిగడ్డకు వచ్చి రోడ్డు నిర్మాణానికి 35 కోట్లు మంజూరు చేస్తున్నానని చెప్పి, 5 నెలలు దాటి, 6 నెలలు కావస్తున్నా నేటికీ నిధులు మంజూరు కాకపోవడం చూస్తుంటే ఆశ్చర్యంగా ఉందని, సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీకి కూడా దిక్కు లేదని, ఈ విషయంలో స్తానిక శాసన సభ్యులు పూర్తిగా విఫలం అయ్యారని నేతలు దుయ్యబట్టారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి ఏ నియోజక వర్గం కు వెళ్ళినా 100 కోట్ల వరకు నిధులు మంజూరు చేస్తానని కల్లిబొల్లి మాటలు చెప్తూ, ప్రజల చెవిలో పూలు పెడుతున్నారని విమర్శించారు. కరకట్ట మరమ్మతులు, డ్రైనేజ్ సిస్టమ్ మరమ్మతులు, డంపింగ్ యార్డ్ తరలింపు, ఎడ్లంక గ్రామానికి వంతెన లాంటి అనేక హామీలు ఇచ్చారని, ఒక్క పని కూడా ప్రారంభించక పోవడం చూస్తుంటే మాటల ముఖ్యమంత్రిగానే మిగిలి పోతారని, చేతల ముఖ్యమంత్రి కాదని నేతలు ఎద్దేవా చేశారు. గర్భిణీ స్త్రీలు, వృద్దులు ఈ రోడ్డు మీద ప్రయాణం చేయలేక నరక యాతన అనుభవిస్తుంటే, ఇళ్ళ గోడల మీద స్టిక్కర్ లు వేయడానికి బడ్జెట్ లో కేటాయింపులు జరిపి, మౌళిక సదుపాయాల మీద దృష్టి పెట్టక పోవడంతో ఈ వైసీపీ ప్రభుత్వం పాలించే నైతిక హక్కు కోల్పోయిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాలరావు, రాష్ట్ర మత్స్యకార వికాస విభాగ కమిటీ కార్యదర్శి లంకే యుగంధర్, యండకుదురు ఎంపీటీసీ సిదినేని కుమార్ రాజా, పూషడం గ్రామ సర్పంచ్ అంకం మారుతీరావు, యార్ల శ్రీకాంత్, పోతన ఆంజనేయులు, కొండవీటి శ్రీనివాస్, అవనిగడ్డ, కోడూరు మండల పార్టీ అధ్యక్షులు గుడివాక శేషుబాబు, మర్రి గంగయ్యలు, పిట్టల్లంక గ్రామ సర్పంచ్ కనగాల వెంకటేశ్వరరావు, సీనియర్ నాయకులు బచ్చు వెంకట నాథ్, చన్నగిరి సత్యనారాయణ, బాదర్ల లోలాక్షుడు, ఉల్లి శేషగిరరావు, బడే వెంకటేశ్వరరావు, సనకా గోపాలరావు, చిట్టూరు గ్రామ ఉప సర్పంచ్ చింతల నాగబాబు, బొప్పన పృధ్వీ, వార్డు మెంబర్ కమ్మిలి సాయి భార్గవ, తుంగల నరేష్, సుగ్గున పవన్ కుమార్, కొండవీటి ఏడు కొండలు, కోట రాంబాబు, రేపల్లె రోహిత్, అప్పికట్ల శ్రీభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సచివాలయంలో జనసేన వినతి



శతఘ్ని న్యూస్: పార్వతీపురం మండలం, ఎం.ఆర్ నగరం పంచాయతీలో కోట్ల రూపాయల విలువ చెసే ప్రభుత్వ స్థలాన్ని భూబకాసురుల చేత కబ్జా చేసి పునాదులు వేస్తున్నారు. దీనిపై జనసేన పార్టీ ఇంతకుముందు ఆ గ్రామ సచివాలయంలో పిర్యాదు చేయడం జరిగింది. దానికి ఆ గ్రామ పంచాయతీ కార్యదర్శి, విఆర్వో స్పందించి వారికి నోటిసులు జారీ చెయడంతో మూడు నెలలు కట్టడాలు ఆపి మరల ఇప్పుడు మొదలు పెడుతున్నారు. దీనిపై మరల జనసేన పార్టీ రంగంలోకి దిగి కట్టడాలు ఆపించి వారిపై తక్షణమే కబ్జధారులపై చర్యలు తీసుకోవాలని గ్రామ పంచాయతీ కార్యదర్శి, విఆర్వోకి పిర్యాదు చేయడం వారు సానుకూలంగా స్పందించి, వారిపై తప్పకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయుకులు ఆగురు మణి, గుంట్రేడ్డి గౌరీశంకర్, చిట్లు గణేశ్, అన్నాబత్తుల దుర్గాప్రసాద్, నవీన్, మహేశ్, జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.

వైఎస్సార్ జగనన్న కారాగారాలు పథకాన్ని కూడా ప్రవేశపెట్టండి: ఆళ్ళ హరి

శతఘ్ని న్యూస్: గుంటూరు, ప్రస్తుతం రాష్ట్రంలో వైసీపీ నేతల ఆధ్వర్యంలో జరుగుతున్న భూకబ్జాలు, గంజాయి, దౌర్జన్యాలు, అరాచకాల నేపధ్యంతో పాటూ వివిధ నేరాల్లో అభియోగాలు ఎదురుకుంటున్న వైయస్సార్ కుటుంబ సభ్యుల కోసం దశవ రత్నంగా జగనన్న కారాగారాలు అనే పధకాన్ని ప్రవేశపెడితే బాగుంటుందని జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి ఎద్దేవా చేశారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైసీపీ నేతలు రాష్ట్రాన్ని నేరాంధ్రప్రదేశ్ గా మార్చారని మండిపడ్డారు. ఏ టీవీ పెట్టినా పేపర్ చూసినా ఢిల్లీ లిక్కర్ కేసు, బాబాయ్ హత్యకేసు, కోడికత్తి కేసు, వైవీపీ నేతల దుర్మార్గాలు తప్పా మరొక అంశం కనపడటం లేదని విమర్శించారు. ఆర్ధిక, హత్యా రాజకీయ కేసులతో రాష్ట్ర పరువును దేశ స్థాయిలో తీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సాక్ష్యాత్తు ముఖ్యమంత్రి సొంత బాబాయ్ హత్యకు గురికాబడ్డాడు, మరో బాబాయ్ ఈ హత్యకేసులో జైల్లో ఉన్నాడు, సొంత సోదరుడు ఎప్పుడు అరెస్ట్ అవుతాడో తెలియదు ఇలాంటి వ్యక్తులు రాష్ట్రాన్ని పాలిస్తున్నారు అంటే అది ఈ రాష్ట్ర ప్రజలు ఏనాడో చేసుకున్న పాపం అని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి స్వయంగా కోడికత్తి కేసులో కోర్టుకి హాజరు కావటానికి ట్రాఫిక్ సమస్య అంటూ కుంటి సాకులు చెప్పి తప్పించుకుంటున్నారని దుయ్యబట్టారు. ఈ నేపధ్యంలో కోర్టు కేసులకు సంభందించి న్యాయవాదులకు వందల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని వెచ్చించటం దుర్మార్గమన్నారు. ఎలాంటి వ్యక్తులకు అధికారాన్ని అప్పగిస్తున్నామో, రాష్ట్రాన్ని ఎవరి చేతిలో పెడుతున్నామో ఇప్పటికైనా ప్రజలు ఆలోచించాలన్నారు. డబ్బు పట్ల అధికారం పట్ల వ్యామోహం లేని వ్యక్తి, సమాజం మీద, దేశం మీద బాధ్యత, ప్రేమ ఉన్న జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కి ఒక్కసారి అధికారం ఇవ్వాలని ప్రజల్ని ఆళ్ళ హరి కోరారు.

చలివేంద్రాలు ఏర్పాటుకు జనసేన వినతిపత్రం

శతఘ్ని న్యూస్: పాలకొండ నియోజకవర్గం, పాలకొండ నగర పంచాయతీ పరిధిలో ఉన్న ప్రజలు గత వారం రోజులుగా వేసవి కాలం ఎండ తాపానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఎండ తీవ్రత తగ్గించుటకై నగరంలో ప్రధాన రద్దీ కూడలి వద్ద చలివేంద్ర కేంద్రాలు ఏర్పాటు చేయమని జనసేన పార్టీ తరుపున మున్సిపల్ కమిషనర్ కి వినతపత్రం ఇవ్వడం జరిగింది.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 18 ఏప్రిల్ 2023



జె.కొత్తూరులో జనంకోసం జనసేన 495వ రోజు

శతఘ్ని న్యూస్: జగ్గంపేట, జనంకోసం జనసేన 495వ రోజులో భాగంగా మన పార్టీ ఎన్నికల గుర్తు అయిన గాజు గ్లాసుల పంపిణీ కార్యక్రమం జగ్గంపేట మండలం జె.కొత్తూరు గ్రామంలో జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా 400 గాజు గ్లాసులు పంచడం జరిగింది. నేటి వరకు నియోజకవర్గం మొత్తంగా 73200 గాజు గ్లాసులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన జగ్గంపేట మండల అధ్యక్షులు మరిశే రామకృష్ణ, జగ్గంపేట మండల మహిళా కమిటీ అధ్యక్షురాలు లంకపల్లి భవాని, జగ్గంపేట మండల బిసి సెల్ అధ్యక్షులు రేచిపూడి వీరబాబు, జగ్గంపేట మండల ఉపాధ్యక్షులు వరుపుల వెంకటరాజు, జగ్గంపేట మండల మీడియా సమాచార కార్యదర్శి సైతన నాగేశ్వరరావు, జె.కొత్తూరు గ్రామ అధ్యక్షులు గుంటముక్కల మధు, సేనాపతి సాయి, వెంటపాటి దుర్గ, పుగమళ్ళ పెద్దకాపు, సైతన గంగ, పడాల దుర్గ, ద్వారపురెడ్డి ఉమా మహేష్, పుగమళ్ళ రాంబాబు, పందల చక్రయ్య, సిరిమళ్ల రాంబాబు, జగ్గంపేట నుండి లంకపల్లి అజయ్ (బన్ను), గోనేడ నుండి వల్లపుశెట్టి నానిలకు మరియు జనం కోసం జనసేన కార్యక్రమంలో భాగంగా జె.కొత్తూరు గ్రామంలో ఎంతో ప్రేమానురాగాలతో ఆతిథ్యం అందించిన బాలిశెట్టి శివ కుటుంబ సభ్యులకు, నకిరెడ్డి విశ్వనాథం కుటుంబ సభ్యులకు జగ్గంపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ పాటంశెట్టి శ్రీదేవిసూర్యచంద్ర హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

సాక్షి దినపత్రిక వార్తల్లో వ్యక్తికి జనసేన పార్టీకి సంబంధం లేదు: పేడాడ

శతఘ్ని న్యూస్: ఆమదాలవలస, గత కొన్ని రోజులుగా పొందూరు మండలం, బురిడి కంచరాం గ్రామానికి చెందిన గులివెందుల అసిరి నాయుడుపై వస్తున్న ఆరోపణలలో భాగంగా ఆయన జనసేన పార్టీ నాయకుడని, పొందూరు మండల జనసేన నాయకుడని వస్తున్న వార్తలను నియోజకవర్గ ఇన్చార్జి పేడాడ రామ్మోహన్ రావు తీవ్రంగా ఖండించారు. జనసేన పార్టీని మండలంలో ఎదగకుండా చేయడానికి ఇది ఒక రాజకీయ ఎత్తుగడని ఆయన విమర్శించారు. ఆయనకు, పార్టీకి ఎటువంటి సంబంధం లేదని మండల అధ్యక్షులు యలకల రమణ పత్రికా ప్రకటనలో తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా ఆయన వ్యక్తిగత సమస్యలు కారణంగా ఆయన పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారని, ఆయన కనీసం మా పార్టీలో క్రియాశీలక సభ్యులు కూడా కారని ఈ ప్రకటనలో తెలిపారు. ఇటీవల సాక్షి పత్రికలో వేసిన వార్తలో “జనసేన నాయకుడు కిరాణా వ్యాపారి బలి” అని ప్రచురించారు. దయచేసి ఈ వార్తను సవరించుకోవాల్సిందిగా ఆయన తెలిపారు. ఈ సమావేశంలో మండల నాయకులు కొంచాడ చిన్నమనాయుడు, పొన్నాడ బాలకృష్ణ, కోంచాడ సూర్య, గార బాబూరావు, వసంత్ కుమార్, గణేష్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మోటూరి దంపతుల మజ్జిగ చలివేంద్రం

శతఘ్ని న్యూస్: అమలాపురం, ప్రతి సంవత్సరం వేసవికాలంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టరేట్లో సోమవారం ఆరవ వారం చిందాడగరువు ఎంపిటిసి మోటూరి కనకదుర్గ వెంకటేశ్వరరావు దంపతులచే స్పందన కార్యక్రమంలో పాల్గొనే వారందరికీ మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది.

ఆంజనేయ స్వామి వారి తీర్థ మహోత్సవానికి రాయపురెడ్డి విరాళం

శతఘ్ని న్యూస్: మాడుగుల నియోజకవర్గం, మాడుగుల మండలం ఎం.కోటపాడు గ్రామంలో మంగళవారం అనగా తేది 18/4/23 జరుగు ఆంజనేయ స్వామి వారి తీర్థ మహోత్సవానికి మాడుగుల నియోజకవర్గ జనసేన నాయకులు రాయపురెడ్డి కృష్ణ రూపాయలు 10,116/- ఆలయ ఉత్సవ కమిటీకి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాడుగుల మండల జనసేన నాయకులు మరియు జనసైనికులు పాల్గొన్నారు.

జనసేన పార్టీ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పా

శతఘ్ని న్యూస్: అమలాపురం నియోజకవర్గ జనసేన పార్టీ సీనియర్ నాయకులు లింగోలు పండు పిలుపు మేరకు అమలాపురం రూరల్ మండలం ఏ.వేమవరం గ్రామం నందిబొమ్మ సెంటర్లో దాసం శంకర జయ కృష్ణ ఆధ్వర్యంలో మొదటి రోజు మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో లింగోలు శ్రీరామ్, ముర్కొండ చిన్ని, యర్రంశెట్టి సతీష్, పేపకాయల శ్రీను, జానపాటి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి వేతన దారుల సమస్యలు తీర్చండి...!

శతఘ్ని న్యూస్: పార్వతీపురం,, ఉపాధి వేతనదారుల సమస్యలు తీర్చాలని జనసేన పార్టీ నాయకులు కోరారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి సి.విష్ణు చరణ్ ను కలిసిన జనసేన పార్టీ జిల్లా నాయకులు వంగల దాలినాయుడు, రాజాన రాంబాబు, మండల శరత్ కుమార్, అన్నాబత్తుల దుర్గాప్రసాద్, రౌతు బాలాజీ నాయుడు, వెల్లంకి వెంకటేష్ తదితరులు జిల్లాలోని ఉపాధి వేతనదారుల సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల ఎండలు మండుతున్నాయని, దాదాపు 41 డిగ్రీలు ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయన్నారు. దీంతో రెండు పూటలా ఉపాధి పనులు చేస్తున్న వేతనదారులు వడదెబ్బకు గురవుతున్నారన్నారు. కాబట్టి ఎండలు అధికంగా ఉన్నంతకాలం ఒక్క పూట ఉపాధి పనులు నిర్వహించాలన్నారు. అలాగే మట్టి గట్టిగా ఉండటంతో పనులు జరగటంలేదని కొలతలతో సంబంధం లేకుండా కనీస వేతనం ఇవ్వాలన్నారు. అలాగే ఉపాధి పనుల వద్ద టెంట్లు, మజ్జిగ, మంచినీరు, ఓఆర్ఎస్, మందులు, తదితర వసతులు కల్పించాలన్నారు. ఏడాదికి 200 రోజులు పని దినాలు కల్పించి, రోజుకు 600 రూపాయలు వేతనం ఇవ్వాలన్నారు. అదే విధంగా ఉపాధి హామీ పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్ల ఆగడాలను అరికట్టాలన్నారు. కొంతమంది ఫీల్డ్ అసిస్టెంట్లు గ్రామాల్లో లేని వ్యక్తులు పనికి వచ్చినట్టు హాజరు వేయటం. జాబు కార్డు ఉన్నటువంటి వారికి పనికి రాకపోయినా హాజరు వేయటం, పనికొచ్చినా ఇష్టం లేని వారి హాజరు తగ్గించడం, వారం వారం బిల్లుల కోసం అక్రమ వసూళ్లకు పాల్పడడం జరుగుతుందని తమ దృష్టికి వచ్చిందన్నారు. అటువంటి వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా వారు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి మాట్లాడుతూ వీటిపై తగు చర్యలు తీసుకుంటామన్నారు.

కందుల నాగరాజు ఆధ్వర్యంలో పవన్ అన్న ప్రజా బాట 27వరోజు

శతఘ్ని న్యూస్: విశాఖ, దక్షిణ నియోజకవర్గం నాయకులు, 32వ కార్పొరేటర్, డాక్టర్ కందుల నాగరాజు ఆధ్వర్యంలో పవన్ అన్న ప్రజా బాట 27వరోజు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ తిరుగుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలను మరియు జనసేన పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు వివరిస్తూ రాబోయే ఎన్నికలలో గాజుగ్లాసుకు ఓటు వేసి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ను ముఖ్యమంత్రిని చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, వీరమహిళలు మరియు జనసైనికులు పాల్గొనడం జరిగింది.

శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
మంగళవారం, 18 ఏప్రిల్ 2023

పలు కుటుంబాలను పరామర్శించిన గురుదత్

శతఘ్ని న్యూస్: రాజానగరం నియోజకవర్గం, కోరుకొండ మండలంలో పలువురిని జనసేన పార్టీ తరుపున రాజానగరం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ & ఐక్యరాజ్య సమితి అవార్డు గ్రహీత మేడ గురుదత్ ప్రసాద్ పరామర్శించడం జరిగింది.

* కోరుకొండ గ్రామనికి చెందిన కొచ్చర్ల వీరప్రసాద్ గత కొన్ని రోజుల క్రితం బైక్ ఆక్సిడెంట్ లో గాయాల పాలైన వారిని గురుదత్ ప్రసాద్ పరామర్శించడం జరిగింది.
* కోరుకొండ గ్రామానికి చెందిన కొచ్చర్ల చిన్నారావు గత కొన్ని రోజులుఘూఅ అనారోగ్యంతో బాధపడుతున్నారని విషయం తెలుసుకున్న గురుదత్ వారిని కలిసి ఆరోగ్యానికి పరిస్థితి తెలుసుకున్నారు.
* పశ్చిమగోనుగుడెం జనసేన పార్టీ యువ నాయకుడు రాచపోతుల సురేష్ అన్నయ్య చిన్నపాప(ఏడురోజులు) అనారోగ్యంతో చనిపోయింది అనే వార్త స్థానిక జనసేన శ్రేణుల ద్వారా తెలుసుకున్న గురుదత్ వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి మనోధైర్యాన్ని కల్పించడం జరిగింది.
* పశ్చిమగోనుగుడెం, చక్రవర్తుల రాంబాబు తండ్రి ధర్మరాజు గత కొన్ని రోజుల క్రితం కాలం చేశారని వార్త తెలుకున్న గురుదత్ వారి కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో కోరుకొండ మండలం జనసేన పార్టీ అధ్యక్షులు మండపాక శ్రీను, కోరుకొండ మండలం జనసేన పార్టీ సీనియర్ నాయకుడు తన్నీరు తాతాజీ, కొచ్చర్ల బాబి, కొచ్చర్ల భరత్, పెమ్మాడ సతీష్, రాచపోతుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

చిరు పవన్ సేవాసమితి ద్వారా వాటర్ ట్యాంకర్

శతఘ్ని న్యూస్: రాజోలు, రామేశ్వరం జనసేన యువనాయకులు పాటబళ్ల సతీష్ (ఎన్నారై) డీజల్ మరియు డ్రైవర్ జీతం ధన సహాయంతో జనసేన పార్టీ చిరు పవన్ సేవాసమితి వాటర్ ట్యాంకర్ ద్వారా సోమవారం గొంది దుర్గమ్మతల్లి గుడి ప్రాంత ప్రజలకు జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఉచిత త్రాగునీరు సరఫరా చేయడం జరిగిందని జనసేన నాయకులు నామన నాగ భూషణం తెలిపారు.

జనసేన ప్రజా చైతన్య యాత్ర 6వ రోజు

శతఘ్ని న్యూస్: బొబ్బిలి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు, వైసీపీ విముక్త ఆంధ్రప్రదేశ్ లక్షంగా, విజయనగరం జిల్లా, బొబ్బిలి నియోజకవర్గం ఇంచార్జ్ డా. గిరాడ అప్పలస్వామి జనసేన ప్రజా చైతన్య యాత్రలో భాగంగా "ఆంధ్రా జనం – పోయాం మోసం" అనే కార్యక్రమాన్ని 6వ రోజు బొబ్బిలి మండలం కమ్మవలస, గ్రామంలో ఇంటింటా ప్రచారం చేసి జనసేన పార్టీ ని బలోపేతం చేసే దిశగా దూసుకుపోతున్నారు. ఈ కార్యక్రమంలో కమ్మవలస గ్రామ జనసైనికులు మరియు బొబ్బిలి నియోజకవర్గ జనసైనికులు పాల్గొన్నారు.

ఈద్గా మైదానంలో వసతులు కల్పించండి: దుగ్గిశెట్టి సుజయ్ బాబు

శతఘ్ని న్యూస్: నెల్లూరు, ఈద్గా మైదానంలో వసతులు కల్పించండి రంజాన్ పండుగను పురస్కరించుకొని ముస్లిం సోదరులు నిర్వహించే ప్రత్యేక నమాజుకు సంబంధించి ఆయా ఈద్గాల వద్ద ప్రత్యేకమైన వసతులు కల్పించాలని జనసేన పార్టీ డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా నగర అధ్యక్షులు దుగ్గిశెట్టి సుజయ్ బాబు నగరపాలక సంస్థ కార్యాలయంలో కమిషనర్ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ముఖ్యంగా బారాషహీద్ దర్గా ఈద్గా మైదానంలో వేలాది మంది ముస్లిం సోదరులు రంజాన్ పండుగను పురస్కరించుకొని ప్రత్యేక నమాజు నిర్వహిస్తారని, అన్ని ఈద్గా మైదానాలతో పాటు భారత్ షహీద్ దర్గా ఈద్గా మైదానంలో కూడా మెరుగైన మౌలిక వసతులు కల్పించాలని కోరారు. ప్రత్యేకించి ఎండవేడి ఎక్కువగా ఉన్నందున ముందస్తుగా వైద్య సేవలు అందుబాటులో ఉంచాలని అలాగే ఎయిర్ కూలర్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు దుగ్గిశెట్టి సుజయ్ బాబుతో పాటు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొట్టే వెంకటేశ్వర్లు నగర కార్యదర్శి గాదంశెట్టి వెంకటేష్ నగర నాయకులు శ్రీధర్, మని, సాయి తదితరులు పాల్గొన్నారు.

హుజూర్నగర్ జనసేన ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

శతఘ్ని న్యూస్: హుజూర్నగర్ నియోజకవర్గం గరిడేపల్లి మండల పరిధిలో హుజూర్నగర్ నియోజకవర్గం కోఆర్డినేటర్ సరికొప్పుల నాగేశ్వరరావు జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగింది. ముస్లిం సోదరులు ఎంతో నియమనిష్ఠలతో చేపట్టే దీక్ష ఎంతో పవిత్రమైనది అని మాట్లాడి ఈ అవకాశం కలిపినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ ముస్లిం సోదరులకు ముందుగా రంజాన్ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. జనసేన పార్టీ తరపున అధినేత పవన్ కళ్యాణ్ తరపున రాష్ట్ర నాయకుల తరపున రంజాన్ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఇఫ్తార్ అనంతరం గరిడేపల్లి మండల జనసైనికులతో పార్టీ విధివిధానాలపై గ్రామాల్లో బలంగా పార్టీ అభివృద్ధిపై సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసైనికులు దాసరి వాసు రాకేష్, నరసింహాచారి జంపాల సతీష్ నరేష్, కర్ణాకర్ బిక్షం అంజితో పాటు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రజానీకానికి బహిరంగ క్షమాపణ చెప్పాలి: మేకల సతీష్ రెడ్డి

శతఘ్ని న్యూస్: సూర్యాపేట జిల్లా, తెలంగాణ ఎన్నికల కసరత్తులో భాగంగా కోదాడ నియోజకవర్గంలో జనసేన పార్టీపై ఆకర్షితులైన యువతను పార్టీ కండువా కప్పి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర పర్యవేక్షణ కమిటీ సభ్యులు ఉమ్మడి నల్గొండ జిల్లా ఇంఛార్జి మేకల సతీష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవడం జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైసీపీ నాయకులు కొందరు హద్దులు దాటి తెలంగాణపై, తెలంగాణ సంస్కృతిపై, తెలంగాణ ప్రజానీకంపై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా తప్పుపబట్టారు. వెంటనే వైసిపి నాయకులు తెలంగాణ ప్రజానీకానికి బహిరంగ క్షమాపణలు చెప్పాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. లేనియెడల తెలంగాణలో ఏ ఒక్క వైసీపీ నాయకుల్ని మంత్రులను ఎమ్మెల్యేలను తిరగనివ్వమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కోదాడ నియోజకవర్గం నాయకులు, జనసైనికులు పాల్గొనడం జరిగింది.

గొల్ల వీరభద్రంను పరామర్శించిన జనసేన నాయకులు



శతఘ్ని న్యూస్: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ములకలపల్లి మండలం, కమలాపురానికి చెందిన ఉమ్మడి ఖమ్మం జిల్లా విద్యార్థి విభాగ కార్యనిర్వాహక సభ్యులు గొల్ల వీరభద్రం ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై ఖమ్మం కిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. జనసేన నాయకులు కార్యకర్తలు గొల్ల వీరభద్రంను పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఉమ్మడి ఖమ్మం జిల్లా యువజన విభాగ సెక్రెటరీ గరికే రాంబాబు, జనసేన పార్టీ ములకలపల్లి మండల అధ్యక్షులు తాటికొండ ప్రవీణ్, జనసేన పార్టీ ములకలపల్లి మండల ఉపాధ్యక్షులు పొడిచేటి చెన్నారావు, జనసేన పార్టీ ములకలపల్లి మండల కార్యదర్శి బాధావత్ రవికుమార్, జనసేన పార్టీ కమలాపురం గ్రామకమిటీ నాయకులు మచ్చా శ్రీను బాడిశవేణు వాడే సురేష్ మచ్చా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 18 ఏప్రిల్ 2023

పిడుగుపాటు బాధితులను పరామర్శించిన డా.వంపూరు గంగులయ్య

శతఘ్ని న్యూస్: అల్లూరి సీతారామరాజు జిల్లా, జి.మాడుగుల మండలం, బీరం గ్రామపంచాయతీ అనర్భా గ్రామంలో మొన్న శనివారం మధ్యాహ్నం కురిచిన వర్షానికి పిడుగుపాటు కారణంగా పాక్షికంగా దెబ్బతిన్న లక్ష్మన్ రావు, పార్వతమ్మ మరియు 6 కుటుంబాల గృహ సముదాయాలకు ఈ పిడుగుపాటు కారణంగా నష్టం జరిగింది. సోమవారం బాధిత కుటుంబాలను సందర్శించి వారి కుటుంబాలను పరామర్శించిన అరకు పార్లమెంట్ జనసేనపార్టీ ఇన్చార్జ్ డా.వంపూరు గంగులయ్య. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షానికి ప్రకృతి వైపరీత్యం వలన సాటి గిరిజనులు తుర్రె లక్ష్మణ్ రావు మరియు ఇతర కుటుంబాల గృహాలు దెబ్బతిన్నది. ఇది దురదృష్టకరం 6 గిరిజన కుటుంబాలు నష్టపోయిందనేది వాస్తవం. ఏది ఏమైనా నష్టమైతే జరిగింది ప్రభుత్వ అధికారులు ఈ విషయంపై స్పందించి ప్రభుత్వం తరపున, ఐటీడీఏ ద్వారానైన సహాయ సహకారాలు ఆ కుటుంబాలకి అందేలా చర్యలు తీసుకోవాలంటూ స్థానిక మండల తాసిల్దార్, విఆర్ఓ అధికారులను స్వయంగా బాధితుల సమక్షంలో ఫోన్ చేసి ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సహాయం అందేలా ప్రయత్నాలు చేయాలని కోరారు. ఈ సందర్భంగా జనసేనపార్టీ మండల అధ్యక్షులు మసాడి భీమన్న నాయకులు తల్లే త్రిమూర్తి, సోమన్న, నాగేశ్వరరావు పాల్గొని తమవంతు సమాచారాన్ని ప్రభుత్వ అధికారులకు తెలియజేస్తామని, బాధిత కుటుంబానికి ఇన్చార్జ్ గంగులయ్యతో పాటుగా మేము కూడా అండగా ఉంటామని తెలిపారు.

సనత్ నగర్ జనసేనలో చేరికలు

శతఘ్ని న్యూస్: సనత్ నగర్, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలు మరియు జనసేన పార్టీ సిద్ధాంతాలు నచ్చి సనత్ నగర్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్ల నుండి యువత భారీగా జనసేనలో చేరడం జరిగింది. సనత్ నగర్ నియోజకవర్గ జనసేన పార్టీ కో-ఆర్డినేటర్ కావ్య వారికి జనసేన పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. అలాగే యువత మాట్లాడుతూ వారు జనసేనలో పార్టీలో చేరడం ఎంతో ఆనందంగా ఉందని అలాగే పవన్ కళ్యాణ్ ఆశయాలు అడుగుజాడల్లో నడుస్తామని ఈ సందర్భంగా చెప్పడం జరిగింది.

42 వ డివిజన్ లో ఇంటింటికి జనసేన స్టిక్కర్స్

శతఘ్ని న్యూస్: విజయనగరం, జనసేన పార్టీ సీనియర్ నాయకులు, విజయనగరం జిల్లా చిరంజీవి యువత అధ్యక్షుడు త్యాడ రామకృష్ణారావు(బాలు) ఆద్వర్యంలో స్థానిక కామక్షినగర్ లో అయ్యన్నపేట జంక్షన్ వద్దనున్న ఎస్సీ, బీసీ కాలనీలో మా నమ్మకం పవన్ మా భవిత పవన్ అనే స్టిక్కర్లను జనసేన నాయకులు రవితేజ అందించిన గోడ మీద అంటించే చిన్న పోస్టర్లను అంటిచే కార్యక్రమాన్ని చేపట్టారు. కాలనీలో ఉన్న ప్రతీ ఇంటికీ తిరుగుతూ పోస్టర్లను అంటించారు. ఈ సందర్భంగా నాయకులు త్యాడ రామకృష్ణారావు(బాలు) మాట్లాడుతూ జగన్ పరిపాలనలో మా నమ్మకం నీవే జగన్ అంటూ ఇంటింటికీ వైసీపి నాయకులు ప్రజల్లోకి వెళ్తున్నా ప్రజల్లో స్పందన లేదని, ప్రజలంతా పవన్ రావాలి పాలన మారాలి అని ఉత్సాహంగా అంటున్నారని, వైసిపి పాలనపై ప్రజలంతా విసుగు చెందారని, నిస్వార్థంగా ప్రజలకు సేవ చేస్తున్న పవన్ కళ్యాణ్ కు ఒక్క అవకాశం ఇవ్వాలని ప్రజలంతా సంతోషముతో అంటున్నారని, భవిష్యత్ లో పవన్ కళ్యాణ్ మాత్రమే ఆంధ్రప్రదేశ్ కు దిక్కని ప్రజలంతా అంటుండం ఎంతో శుభపరిణామమని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసైనుకులు రాజు, శ్రీను పాల్గొన్నారు.

జనసేనలోకి రెల్లి కుటుంబాలు

శతఘ్ని న్యూస్: ప్రజా సమస్యలపై నిత్యం పోరాటాలు చేస్తున్న జనసేన పార్టీ పట్ల ప్రజల్లో ఆధరణ పెరిగిందని పార్టీ నర్సీపట్నం నియోజకవర్గం నాయకులు శ్రీ రాజాన వీర సూర్యచంద్ర స్పష్టం చేశారు. ప్రజల్లో వచ్చిన ఈ మార్పే రానున్న సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్ర భవిష్యత్తుని నిర్దేశిస్తుందని తెలిపారు. మార్పు తధ్యమనీ.. జనసేన ప్రభుత్వ స్థాపన జరిగి తీరుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ రెల్లి తెగల హక్కుల పోరాట సమితి ఉపాధ్యక్షులు డాక్టర్ నారాయణరావు ఆధ్వర్యంలో సోమవారం పలువురు జనసేన పార్టీలో చేరారు. నర్సీపట్నంలోని ఓ ఎన్జీవో హోంలో జరిగిన కార్యక్రమంలో గొలుగొండకు చెందిన రెల్లి కుటుంబాలకు శ్రీ సూర్యచంద్ర పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా శ్రీ సూర్యచంద్ర మాట్లాడుతూ.. శ్రీ పవన్ కళ్యాణ్ అడుగుజాడల్లో పార్టీని మరింత ముందుకు తీసుకువోళ్తామన్నారు. రెల్లి కార్పొరేషన్ పేరిట ఈ ముఖ్యమంత్రి రెల్లి కులస్థులను చేశారని తెలిపారు. రెల్లి కులం అభివృద్ధికి ఒక్క రూపాయి కూడా కేటాయించింది లేదన్నారు. రెల్లి కాలనీల్లో కనీస వసతులు కరువయ్యాయని ఆరోపించారు. రెల్లి కులస్థులపై ప్రత్యేక అభిమానం కనబర్చే శ్రీ పవన్ కళ్యాణ్ కు గెలుపుకు సాయశక్తులా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు శ్రీ గండెం దొరబాబు, శ్రీ వీసం వెంకటేష్, శ్రీ రేగుబళ్ల శివ, శ్రీమతి బోయిన బాలకుమారి, శ్రీ బోయిన చిరంజీవి, శ్రీ చిరంజీవి శ్రీను, శ్రీ రమణరాజు తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా గ్రావెల్ తవ్వుతున్న ప్రదేశంలో జనసేన నిరసన

శతఘ్ని న్యూస్: కోవూరు, ఎంఎల్ఏ ప్రసన్న అనుచరులతో కెజిఎఫ్ కోవూరు గ్రావెల్ ఫ్యాక్షన్ నడిపిస్తున్నారు అంటూ జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, జిల్లా ఉపాధ్యక్షులు బద్దెపూడి సుధీర్ కోవూరు నియోజకవర్గం, గ్రామదత్తంలో స్థానిక జనసేన కార్యకర్తలతో అక్రమంగా గ్రావెల్ తవ్వుతున్న ప్రదేశంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోవూరు నియోజకవర్గంలో కోట్లాది రూపాయల గ్రావెల్ అక్రమంగా తరలి పోతుంది. మొన్నటి వరకు కనిగిరిబెరిజర్వ్యాయర్ వద్ద 30 అడుగుల మేర వంద ఎకరాల పైబడి అక్రమంగా తవ్వి ప్రజలు గమనించే సరికి ఇప్పుడు వంగల్లు నుంచి దారు మళ్లించి దోచుకుంటున్నారు. వీటి తరలింపుకి గ్రామాల రోడ్లు నాశనం అయ్యాయి, గ్రామాలకు కనీసం రోడ్లు ఒక 10 కిమీ కూడా వేసిన దాఖలాలు లేవు. కోట్ల రూపాయల ప్రజా ధనం దోచుకుని ఆ డబ్బు తో ఓటర్లను కొనుక్కోవాలని చూస్తున్నారీ ప్రసన్న,ఎటు చూసిన దోపిడీలు దురాక్రమణలతో దశాబ్దాలు పాలించినా నియోజకవర్గ అభివృద్ధి సూన్యం. ఊరికి ముందు ప్రతిపక్షాలను విమర్శించే ప్రసన్న తన సొంత నియోజకవర్గంలో ఇలాంటి దుర్మార్గాలకు పాల్పడుతున్నారు. అనుచరుల దౌర్జన్యాలతో కనీసం ప్రశ్నించే వారే లేకుండా చివుసికుంటున్నారు, గ్రామాలల్లో ఇంటింటికి కార్యక్రమం పోవాలనుంటే అక్కడుండే చిన్న కార్యకర్తలను కూడా అకారణంగా పోలీసులతో పిలిపించుకుని రోజంతా అక్కడే ఉండేట్లు చేస్తున్నారు. ప్రజలు అంతా గమనిస్తున్నారు రానున్న రోజులలో మీ కుటుంబ పాలనకు చరమగీతం పాడుతారు. దురాక్రమణలకు గురైన ఎస్సీ, ఎస్టీ వెనుకబడిన వారి స్థలాలకు మీరు జవాబు చెప్పి తీరాలి. ఈ త్రవ్వకాల వలన రేపు వరదలు వచ్చి కట్టలు తెగితే దాదాపు 10గ్రామాలు నీట మునుగుతాయి. నియోజకవర్గంలో జరుగుతున్న దోపిడీల గురించి సమగ్ర సమాచారంతో మా జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కి, పార్టీ ప్రధాన కార్యదర్శి నాగబాబుకి పంపుతామని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ మరియూ ప్రజా ఆస్తులను దుర్వినియోగం నివారించాలంటే ప్రజా ప్రభుత్వం జనసేనకి మద్దతు ఇచ్చి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, ఉపాధ్యక్షులు బద్దెపూడి సుధీర్, కార్యదర్శి ప్రశాంత్ గౌడ్, సాయి, షారూ, ఇబ్రహీం, మౌనేష్, షాజహాన్, కాసీఫ్, ఋషి, సోహైల్ తదితరులు పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
SRI TV
మంగళవారం, 18 ఏప్రిల్ 2023



SRI TV శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 18 ఏప్రిల్ 2023